www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

| సంపుటి : 13 | సంచిక :364 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23 సోమవారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 364 | Rangareddy | Editor : Yela.Purushotham | 23 Monday , MARCH 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# మార్చి 30-31న ఛలో ఢిల్లీ - OBCల జాతీయ సెమినార్

- **మోడీ నాయకత్వంతోనే చట్ట సభలలో**

**రిజర్వేషన్లు సాధిస్తాం.**

**హైద్రాబాద్ మార్చ్ 22, నగరనిజం:**బి.సి లకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి డిమాండ్ చేస్తూ ాదీజ జాతీయ సెమినార్లు జరపాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్ని వాగ్దానంలో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలనీ మార్చి 30-31న చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి చేసినట్లు రాజ్యసభ జాతీయ బీసీ సంఘం అధ్యకులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఆదివారం18 బిసి సంఘాల సమావేశంజాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి పెద్ద యెత్తున పోల్గొంటారని రాజ్యసభ సభ్యులు తెలిపారు. ప్రొపెసర్లు, మేధావులు మరియు ఈ సెమినార్ లో 8 మంది కేంద్రమంత్రులు, 20 మంది వివిద పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని వాగ్దానం లో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం అమలు చేయాలి. దీజీూ పార్టీ బి.సి వర్గానికి చెందిన నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రిగా చేసారు. అంతే కాదు 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. అలాగే ఒక గిరిజన మహిళను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా ఒక దళితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవులన్నీ BC/SC/ST లాకి ఇచ్చారు. గతం ఆ పార్టీ అయిన ఇలా ఇచ్చారా! అని ప్రశ్నించారు. అలాగే జాతీయ బి.సి కమిషన్ కు రాజ్యాంగ బద్ధమైన హోదా ఇచ్చారు. కేంద్రంలోని ాదీజ కులాలకు ాదీజణ వర్గీకరణ చేయడానికి GO జారీ చేశారు.ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారు. అప్పుడే అన్ని రంగాలలో వాటా లభిస్తుంది.కేంద్రంలోని BJP ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్ధిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు.75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది చరిత్ర యన్నారు.కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు.బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్ల స్థానాలను పెంచి కేటాయించడానికి ఉపయోగపడుతుంది.



ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించారు :

1.పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి.
2.కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి.
3.వీదీజ లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖా కల్పించాలి.
4.స్థానిక సంస్థలలో రిజర్వేషన్లకు జనాభా ప్రకారం ఇచ్చేటట్లు రాజ్యాంగాన్ని సవరించాలి.
5.బి సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి.
6.బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఈ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలి.
7.బి.సి ల విద్య- ఉద్యోగ రిజర్వేషన్లు పై యున్న క్రిమిలేయర్ ను తొలగించాలి.
8.బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి.
9.హై కోర్టు - సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ాజ/ూా/దీజ- రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి.
10.ప్రైవేటు రంగం లో ాజ/ూా/దీజ లకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాలిగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి.

ఈ విలేకర్ల సమావేశంలో నీల వెంకటేష్, జిల్లపల్లి అంజి, సి.రాజేందర్, అనంతయ్య, పగిళ్ళ సతీష్, చంద్రశేఖర్ గౌడ్, రాజేష్ యాదవ్, పృధ్వీ గౌడ్, అఖిల్ ముదిరాజ్, నిఖిల్, కిరణ్, ఆంజనేయులు, శ్రీను, సంజీవ్, రవి, వేణు మాధవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బహుజనులనే గెలిపిద్దాం

- **బహుజన విజయానికి ఓటు**

**హక్కు వినియోగించాలి**

- **బీసీ లాయర్స్ అసోసియేషన్ పిలుపు**

**హైద్రాబాద్ మార్చ్ 22, నగరనిజం:**తెలంగాణ రాష్ట్రంలోని హైకోర్టు, జిల్లా కోర్టులు మరియు మున్సిఫ్ కోర్టులలో 26-03-2026న జరగనున్న అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా బీసీ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు పిలుపునిచ్చింది. బహుజన వర్గాలకు చెందిన అభ్యర్థులలో గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులను గుర్తించి, వారికి మాత్రమే ఓటు వేసి గెలిపించాలని సూచించింది. ఓటు మార్పిడి ద్వారా ఐక్యతను ప్రదర్శించి, న్యాయవ్యవస్థలో బహుజన ప్రతినిధిత్వాన్ని పెంచాలని పిలుపునిచ్చింది.ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి. రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ పొన్నం దేవరాజు గౌడ్ మాట్లాడుతూ, న్యాయవ్యవస్థలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థాయిలలో అగ్రవర్ణాలే అధికంగా కొనసాగుతున్నారని, వ్యవస్థాత్మకంగా అదే వర్గాలకు అధిక ప్రాధాన్యం లభించే విధంగా పరిస్థితులు రూపొందించబడ్డాయనివిమర్శించారు.రిజర్వేషన్లకు మరియు సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా వస్తున్న తీర్పులు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని, ముఖ్యంగా ఈడబ్ల్యూఎస్ (జుఔా) రిజర్వేషన్లు అందుకు ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బహుజన వర్గాలకు చెందిన న్యాయవాదులు చురుకైన పాత్ర పోషించి, తమ హక్కులను సాధించుకునేందుకు సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు."మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. మా వాటా మా బహుజనులకు దక్కాలనేదే మా ప్రధాన లక్ష్యం" అని వారు స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థలో సమాన అవకాశాలు కల్పించాలంటే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బార్ అసోసియేషన్లలో బహుజన వర్గాల న్యాయవాదులు ఐక్యంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీసీ లాయర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక కరపత్రాన్ని విడుదల చేసి, ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహరచనను వివరించారు. ఒకవేళ ఒక బార్ అసోసియేషన్ కు ఇద్దరు బహుజన్లు పోటీ పడితే అందులో బహుజన స్పృహ ఉన్న వారిని ఎన్నుకోవాలని సూచించారు. హైకోర్టు నుండి మున్సిఫ్ కోర్టుల వరకు అన్ని స్థాయిలలో బహుజన అభ్యర్థులను గెలిపించేందుకు కట్టుబడి పని చేయాలని సూచించారు.న్యాయవ్యవస్థలో సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం ఇది ఒక కీలక దశగా భావిస్తూ, ప్రతి బహుజన న్యాయవాది తన ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించాలని బీసీ లాయర్స్ అసోసియేషన్ పునరుద్ఘాటించింది. బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, జరగబోతున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో బీసీల ఐక్యత చాటాల్సిన అవసరం ఉందని న్యాయవ్యవస్థలోబహుజన నాయకత్వాన్ని నిలబెట్టుకోవడానికి ఇది ఒక మంచి అవకాశం అని ఆయన అన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు మాట్లాడుతూ, సమాజంలో ఆత్మ గౌరవం కొరకు తమదైన వాటా కొరకు అధికారం కృషి కొరకు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఇందుకొరకు బీసీ లాయర్ అసోసియేషన్ చేస్తున్న కృషి ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి టి రాహుల్,బిసి జాక్ చైర్మన్ఎం రంగయ్య , డెమొక్రటిక్ జాక్ చైర్మన్ కోలాజనార్ధన్, జెల్ల లింగన్న న్యాయవాదులు జక్కుల వంశీకృష్ణ, గరిక మల్లేశం కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ వివేక్ సామ్రాట్ , అది నారాయణ, రాజు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నషాపూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాలు


**మొయినాబాద్, మార్చి 22 (నగర నిజం):** మున్సిపల్ పరిధిలోని చిన్నషాపూర్లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. భవానీ మాత, పోచమ్మ దేవాలయాల 3వ వార్షికోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా డప్పు చప్పుళ్ళ, బ్యాండు బాజాలతో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వేడకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సిద్దిపేటలో గెలిచిన వారికి మంత్రి పదవి

- **సీఎం రేవంత్‌రెడ్డి**

**నర్మెట:** ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులను ఆయన విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన సభలో తొలి విడతగా రూ.3,590 కోట్లు విడుదల చేశారు. ఆదివారం సెలవు కావడంతో సోమవారం అన్నదాతల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా.. రైతుల విషయంలో వెనుకంజ వేయడం లేదన్నారు. "వరికి బోనస్ ఇస్తున్నాం. వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించేవారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఆ జిల్లాలో పంటల సాగు తగ్గింది. కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోంది. పంటమార్పిడి ద్వారా మాత్రమే.. వ్యవసాయం లాభసాటి అవుతుంది.



## అంకాపూర్‌ను ఆదర్శంగా తీసుకోండి

సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా.. ఒక్కో పంటకు ప్రసిద్ధి. రాష్ట్రంలో సారవంతమైన భూములున్నాయి.. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని నిర్ణయించాం. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నాం. ఒకప్పుడు సౌరవిద్యుత్ వ్యాపారం అంబానీ, అదానీ వంటివారు చేసేవారు. ఈ ప్రభుత్వం మహిళలతో సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచే ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు.. ఉదయం టిఫిన్ కూడా పెడుతున్నాం.

## సిద్దిపేటలో గెలిచిన వారికి మంత్రి పదవి

పశ్చిమాసియాలో యుద్ధం వల్ల మనకు రాబోయే రోజుల్లో యూరియా కొరత వచ్చేలా ఉంది. రామగుండం ఫ్యాక్టరీ యూరియా అంతా మనకే దక్కేలా భాజపా ఎంపీలు సహకరించాలి. ఎన్నికలు ఉన్నప్పుడే రాజకీయాలు చేద్దాం. ఎన్నికలు లేనప్పుడు ప్రాంతాల అభివృద్ధి కోసం పరస్పరం సహకరించుకోవాలి. ప్రత్యర్థి పార్టీ నేతల గురించి ఆలోచిస్తే.. ప్రజలకు అన్యాయం జరుగుతుంది. ప్రజలకు ఇచ్చే నిధుల విషయంలో వివక్షచూపే సీఎంను కాదు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలి. ఇక్కడి నుంచి గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తా. గత పాలకులు విపక్షనేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారు. నేను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ, ప్రజల పట్ల వివక్ష చూపను. సిద్దిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చాను. వివక్ష చూపే వ్యక్తినయితే.. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని. ప్రజలు బీఆర్ఎస్‌కు రెండుసార్లు అధికారం ఇచ్చారు.. మాకు రెండు సార్లు ఇస్తారు." అని రేవంత్ అన్నారు. అంతకుముందు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 62

## ఇచ్చిన హామీలు పక్కాగా అమలు చేస్తా

- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



**మహేశ్వరం మార్చి 22, (నగరనిజం) :** ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తానని మహేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ మునగపాటి నవీన్ స్పష్టం చేశారు. మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డులో బీరప్ప గుడి సమీపంలో నూతన బోరును పాలకవర్గ తో కలిసి ఆయన ప్రారంభించారు. అక్కడే నూతనంగా నిర్మించే అంగన్వాడి భవనానికి సైతం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, కాకి పరమేష్ , వీరి బాబు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడెమోని ప్రభాకర్, సున్నం కృష్ణ, అవులకాడి శ్రీశైలం, మోతె క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద అంత్యక్రియలకు విశ్వంలో విలీనం, వెస్సో ట్రస్టుల సహాయం



**హైద్రాబాద్ మార్చి 22, నగరనిజం:** కాకినాడ జిల్లా పెదపూడి మండలం దోమాడ గ్రామానికి చెందిన సింహాద్రి శ్రీనివాసరావు(35) కర్ర పని చేసుకొని తన కుటుంబాన్ని పోషించేవారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై కాకినాడ జనరల్ ఆసుపత్రిలో చేర్చిన రెండు రోజులకే మృతి చెందారు.ఆయనకు గృహిణిగా ఉన్న భార్య సత్యవేణి తో పాటు పాఠశాలకు వెళ్తున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. అద్దెకు ఇచ్చిన ఇంటి ఓనరు భర్త పార్థివ దేహాన్ని ఇంటికి తీసుకురావడానికి అనుమతించకపోవడంతో, కృష్ణవేణి ఇద్దరు పిల్లలతో పాటు దోమాడలో మామ గారికి చెందిన చిన్న స్థలంలో టెంట్ వేసుకుని ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. అంత్యక్రియలు పూర్తి చేయడానికి వారి ఆర్థిక పరిస్థితి సహకరించక పోవడంతో, కృష్ణవేణి స్థానిక నాయకుల సహాయంతో విశ్వంలో విలీనం, వెస్సో ట్రస్ట్ లను ఆశ్రయించింది. స్పందించి విశ్వంలో విలీనం మరియు వెస్సో ట్రస్టులు సంయుక్తంగా పదివేల రూపాయలు కృష్ణవేణికి అందజేసినట్లు విశ్వంలో విలీనం వ్యవస్థాపక అధ్యక్షులు పెంటా శ్రీనివాస ఆచార్య తెలిపారు.

## మనోహరాబాద్ నుండి కొండగట్టు వరకు 152 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం

- గురుస్వామి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తుల భక్తి ప్రదర్శన
- కొండగట్టు హనుమంతుని దర్శించి దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్ధనలు



**మెదక్ బ్యూరో : నగర నిజం :** మనోహరాబాద్ నుండి కొండగట్టు వరకు సుమారు 152 కిలోమీటర్ల పాదయాత్రను భక్తులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పాదయాత్రను గురుస్వామి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామి శ్రీను, సాయి సురేష్, శ్రీశైలం, ఆదిత్య, హనుమంతు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.భక్తి భావంతో సాగిన ఈ యాత్రలో పాల్గొన్నవారు కొండగట్టు చేరుకుని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం దేశ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, ఆరోగ్యంగా జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా గురుస్వామి కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ, భక్తుల ఐక్యతతో పాదయాత్ర విజయవంతమైందని, హనుమంతుని ఆశీస్సులతో అందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడుపై ఘోర ప్రమాదం

- అదుపుతప్పి లారీని వెనక నుండి ఢీకొట్టిన కారు
- ఒకరు మృతి, మరో నలుగురికి తీవ్ర గాయాలు
- వరంగల్ నుండి శంషాబాద్ మీదుగా గచ్చిబౌలి వెళ్తుండగా ప్రమాదం
- కారు డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు





**రాజేంద్రనగర్, మార్చి 22 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్ మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ నుండి శంషాబాద్ మీదుగా గచ్చిబౌలి వైపు వెళ్తుండగా ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగినట్లు శంషాబాద్ పోలీసులు ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కమీషనరేట్ శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ లోని గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన కప్లవాయి లక్ష్మీనారాయణ రావు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం టాటా విస్టా కారు (నంబర్ ఏపి 36, ఏఆర్ 5511) లో ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే ఆదివారం ఉదయం 7 గంటల ప్రాంతంలో శంషాబాద్ సమీపంలోని తొండుపల్లి వద్దకు రాగానే ముందుగా వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించడంతో అదుపుతప్పి లారీ నీ వెనక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ రావు (58) అక్కడికక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న మృతుడి భార్య హరి కుమారి (54), మరదలు శ్రీదేవి (47), తమ్ముడి కూతురు సంయుక్త (25) కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన ఔటర్ రింగ్ రోడ్ పెట్రోల్ మొబైల్ సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాద స్థలాన్ని సందర్శించిన పోలీసులు.... క్షతగాత్రులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. మరోవైపు మృతుడు లక్ష్మీనారాయణ రావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అయితే కారు డ్రైవర్ రాజేష్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుని కుమారుడు కపిలవాయి సాయి హితేష్ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముందుగా వెళుతున్న లారీని ఓవర్టేక్ చేస్తూ అదుపుతప్పి లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని, అజాగ్రత్తగా కారు నడిపి ప్రమాదానికి కారకుడైన కారు డ్రైవర్ రాజేష్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సాయి హితేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.




## జిహెచ్ఎంసి విలీనం సరే... మరి సదుపాయాలు ఎక్కడ?




- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**నాదర్గుల్ డివిజన్ మార్చి 22 (నగర నిజం)** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి నాదర్‌గుల్ 57 వ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ శ్రీశ్రీ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పరిధిలో విలీనం చేసినప్పటికీ, కాలనీలకు అందాల్సిన ప్రాథమిక సదుపాయాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి హయాంలో మంజూరైన నిధులు అభివృద్ధి పనులను ప్రస్తుతం అడ్డుకుంటు న్నారని విమర్శించారు. టెండర్లు పిలిచినా వాటిని రద్దు చేయడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. కాలనీలో సానిటేషన్ సిబ్బంది సరైన విధంగా పని చేయకపోవడంతో చెత్త పేరుకుపోయి, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీసం ప్రాథమిక సమస్యలు కూడా పరిష్కరించలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రంజిత్ కుమార్ గౌడ్ , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, భీమిడి జంగారెడ్డి, ఏనుగు రాంరెడ్డి, పల్లపు శ్రీనివాస్, తుఫాన్ రెడ్డి , యెల్చాల సుదర్శన్ రెడ్డి కాలనీవాసులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ‘ కొండిగారి రాములు సేవలు మరువలేనివి ‘

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు చిత్రపటానికి ఘన నివాళి



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) :** మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సేవలు మరువలేనివని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు సేవలు మరువలేనివని కొనియాడారు. కొండిగారి రాములు నిజమైన నిక్కార్సైన కమ్యూనిస్టు నాయకుడని పేర్కొన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. కొండిగారి రాములు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. కొండిగారి రాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో కొండిగారి రాములు కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ కొండిగారి త్రిలోక్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, మంచాల మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, మాజీ కౌన్సిలర్లు ఆకుల సురేష్, మల్లేశ్ యాదవ్, ముత్యాల చిన్న, నాయకులు నిట్టు జగదీష్, మడుపు శివసాయి, బొట్టు ప్రవీణ్, ఎండీ జానీ, రాము, జంగయ్య, ప్రభాకర్, మైసయ్య, కొండ్రు మహేష్, నరేష్, విరేష్, నాగరాజు, దేవేందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమ్మపల్లి అభయాంజనేయ స్వామి 4వ వార్షికోత్సవ వేడుక







- బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో వేడుకల కోసం ఏర్పాట్లు
- భక్తులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన బుక్క వేణుగోపాల్

**రాజేంద్రనగర్, మార్చి 22 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని అమ్మపల్లి సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి 4వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నాడు జరుగుతాయని బుక్క వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవ వేడుకల కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు. శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద చారిత్రక ఆలయం శ్రీ అమ్మపల్లి సీతారామచంద్ర స్వామి ఆలయానికి ఎదురుగా నాలుగేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా ఇక్కడ శ్రీరామనవమికి ముందు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన బుక్క వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో మార్చి 23 వ తేదీకి అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి నాలుగేళ్లు కావస్తున్న నేపథ్యంలో 4వ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు బుక్క వేణుగోపాల్ ప్రకటించారు. సోమవారం ఉదయం గణపతి హోమం తో వేడుకలు ప్రారంభమవుతాయని ఆ తర్వాత శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ అభిషేకం, అలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపిన బుక్క వేణుగోపాల్.... వార్షికోత్సవ వేడుకలకు భక్తులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## రేపు తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్‌లో శంషాబాద్ మండల్ గౌడ ఆత్మీయ సమ్మేళనం





- ఆత్మీయ సమ్మేళనానికి గౌడ సోదరులు భారీగా తరలిరావాలని కొండా గణేష్ గౌడ్ పిలుపు
- ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మార్చి 22(నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎమ్మెస్ గార్డెన్ వేదికగా మార్చి 24న శంషాబాద్ మండల్ గౌడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని గౌడ సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ కొండా గణేష్ గౌడ్ ప్రకటించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు శంషాబాద్ మండల్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విఠలయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గౌడ ఆత్మీయ సమ్మేళనానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని కొండా గణేష్ గౌడ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మండలంలోని గౌడ సోదరులంతా గౌడ ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం లో శంషాబాద్ మండలానికి చెందిన గౌడ కార్మిక కుటుంబాల సమసమస్యలతో పాటు వారి సంక్షేమం కోసం చేపట్టాల్సిన వివిధ అంశాలను గూర్చి చర్చించడం జరుగుతుందని కొండా గణేష్ గౌడ్ ప్రకటించారు.

నగరనిజం

23 సోమవారం, మార్చి 2026

# నేడు పట్నం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర

- ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యలకై పాదయాత్ర
- పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపు
- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) :** ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యలు, పెన్షన్లు, తదితర అంశాలపై నేడు ( సోమవారం ) ఇబ్రహీంపట్నం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కామ్రేడ్ పాషా,నరహరి స్మారక కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేదలు ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. భూ సమస్యలు ఎక్కడపడితే అక్కడే ఉన్నాయన్నానీ, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. పెన్షన్లు రాక చాలా సంవత్సరాలయిందన్నారు. వెంటనే కొత్త పెన్షన్లు ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. పని ప్రదేశాల్లో కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదన్నారు. అలాగే పెండింగులో ఉన్న బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. భూ సమస్యలు, తదితర సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. కనుక ఈ పాదయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, కందుకూరి జగన్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేష్, టి.నరసింహ, యం.విజయ్, బోడ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో ఘనంగా కరాటే బెల్ట్ పరీక్షలు





**మెదక్ బ్యూరో: నగర నిజం :**తూప్రాన్,:పట్టణంలో GNANI Shotokan Karate Academy ఆధ్వర్యంలో ఆదివారం All Color Belts Examination కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తూప్రాన్ ఎస్సై గంగారాజు, మున్సిపల్ చైర్మన్ బూంది రజిని--రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమంత కాశి రెడ్డి, గ్రాండ్ మాస్టర్ రంగు గణేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై గంగారాజు మాట్లాడుతూ, పిల్లలు క్రమశిక్షణతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఆరోగ్యం, ఫిట్‌నెస్, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ మరియు ఇతర అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ బెల్ట్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుకొని, కృషి మరియు పట్టుదలతో విజయాన్ని సాధించారు. అకాడమీ వ్యవస్థాపకులు సెన్సై కాశినాథ్ మాట్లాడుతూ, పిల్లల అభివృద్ధికి కరాటే శిక్షణ ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## కొండిగారి రాములు ఆశయాలను సాధిస్తాం



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) :** మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు ఆశయాలను సాధిస్తామని ఆరుట్ల సర్పంచ్ మానుపటి శోభ కుమార్ అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో వైష్ణవి గార్డెన్ లో జరిగిన మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు దశదిన కార్యక్రమానికి ఆరుట్ల బీఆర్ఎస్ నాయకులు హాజరై ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల గుండెల్లో కొండిగారి రాములు చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఆయన అందించిన సేవలు మరువలేనివని కొనియాడారూ. రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఉండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎన్నో రకాల సేవలు అందించాలని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీపాషా, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం రాము, జంగయ్య, సత్యం, శివ, వెంకటేష్, ప్రసాద్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి అండగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి



**కొడంగల్ మార్చ్ 22 (నగరనిజం ప్రతినిధి ):**తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారి ప్రసన్నను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించారు చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన చికిత్సకు తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు ఆపరేషన్ ఖర్చులకోసం కూడా కృషి చేస్తానని తెలుపుతూ కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు.

## ఎర్రమంజిల్ హై స్కూల్ 1989 బ్యాచ్ మహిళల ఘనమైన మహిళా దినోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నగర నిజం ప్రతినిధి):** ఎర్రమంజిల్ హై స్కూల్ 1989 బ్యాచ్‌కు చెందిన మహిళలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్‌లోని బొమ్మరిల్లు హోటల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎంతో కాలం తర్వాత కలుసుకున్న సహాధ్యాయినులు స్నేహాన్ని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా యశోద, లక్ష్మీ, అన్న జోసఫ్, శ్రీలక్ష్మీ, సురేఖ, నిర్మల, చెన్నై లక్ష్మి, శ్రీలత, సునీత తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమానికి ఎం. శ్రీనివాస్, బట్టు శ్రీనివాస్, బాలరాజు, ప్రేమ్ రాజ్, గోపాల్, రజేందర్ హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు స్నేహబంధాన్ని మరింత బలపరిచేలా, మహిళా సాధికారతకు ప్రేరణనిచ్చేలా సాగినట్లు పాల్గొన్న వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



**చౌటుప్పల్ మార్చి 22 (నగర నిజం) :** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేనుక ఎల్లమ్మ ముత్యాలమ్మ అమ్మ వార్ల దేవాలయం అభివృద్ధి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా ఊదరి వెంకటేష్ మహాజన్, ఎర్ర భుజంగం, బద్రి గాలయ్య, లందగిరి వెంకటేశం, అధ్యక్షులు గా ఊదరి భూపాల్, ఉపాధ్యక్షులు గా కడుపు ఉపేందర్, వంగూరి నవీన్, ఎర్ర శ్రవణ్, లందగిరి పవణ్ కళ్యాణ్, సుక్క ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా బద్రి బాలకృష్ణ, కోశాధికారి గా ఎర్ర శివాజీ, కార్యదర్శులు గా కడుపు శ్రీకాంత్, ఎర్ర శ్రవణ్, లందగిరి కిరణ్, కడుపు నరేశ్, ఊదరి అంజయ్య లతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులు గా, 11మందిని గౌరవం సలహాదారులుగా ఎన్నుకోవడం జరిగింది.

## మధుర నగర్ కాలనీ ఫేస్ 3 లో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నాదర్గుల్ డివిజన్ మార్చి 22 (నగరనిజం)** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి 57వ నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ మధుర నగర్ కాలనీ ఫేజ్-3లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మధురానగర్ కాలనీ పేస్ 3 లో కొంతమంది దాతల సహాయంతో, కాలనీవాసుల సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమని ఆమె తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిం దని, "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్టుగా పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. మంత్రులు వేసిన శిలాఫలకాలు శిలాఫలకాలుగానే మిగిలిపోయాయని, కానీ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు. కాలనీలలో మిగ తా అన్ని డివిజన్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, కనీసం ఈ ప్రభుత్వం మున్సిపల్ శాఖ మున్సిపల్ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి కూడా పట్టించుకోక పోవడం దారుణంగా ఉందని ఫాగింగ్ కూడా సరిగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రజా సమస్యలు పట్టించుకొని ప్రజల పక్షాన నిలబడాలని ఈ ప్రభుత్వానికి హితువు పలికారు ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ సమ్ రెడ్డి సప్న వెంకటరెడ్డి , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పొనుగోటి గిరి ప్రసాద్, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# యమహా మ్యూజిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థబ్రాండ్ అంబాసడర్‌గా ఎ.ఆర్. రెహ్మాన్



**చెన్నై, మార్చి 22,నగరనిజం:** యమహా మ్యూజిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, అకాడమీ అవార్డు విజేత మరియయుఅంతర్జాతీయ ఖ్యాతిగాంచిన సంగీత దిగ్గజం ఎ.ఆర్. రెహ్మాన్ గారిని తమ బ్రాండ్ అంబాసడర్‌గా నియమించినట్లు ప్రకటించింది. అకాడమీ అవార్డు గెలుచుకున్న సంగీత దర్శకుడిగా మరియు ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడుతున్న సంగీత ప్రతిభగా ఎ.ఆర్. రెహ్మాన్ భారతీయ సంగీతాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ప్రయాణం భారతీయ ప్రతిభకు ఉన్న ప్రపంచ స్థాయి అవకాశాలను ప్రతిబింబిస్తుంది -ఇది భారతదేశంలో సంగీత సంస్కృతిని అభివృద్ధి చేయాలనే యమహా మ్యూజిక్ ఇండియా సంకల్పానికి అనుగుణంగా ఉంది. ఈ భాగస్వామ్యం యమహా మ్యూజిక్ ఇండియా యొక్క దీర్ఘకాలిక కట్టుబాటుకు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. యమహా మ్యూజిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యమమోటో టకేటోషి మాట్లాడుతూ:"సంగీతం యమహా తత్వానికి కేంద్రబిందువుగా ఉంటుంది. భారతదేశం యొక్క సమృద్ధమైన సంగీత వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలి. మా 'మేడ్ ఇన్ ఇండియా' కార్యక్రమం మరియు ఎ.ఆర్. రెహ్మాన్ గారితో మా భాగస్వామ్యం ద్వారా, తదుపరి తర సంగీతకారులను ప్రేరేపించడం మరియు దేశవ్యాప్తంగా వ్యవస్థీకృత సంగీత విద్యను విస్తరించడం మా లక్ష్యం."సేల్స్ యూనిట్ హెడ్ శ్రీ ర్యోజి మారుయామా మాట్లాడుతూ:"మా లక్ష్యం కేవలం వాద్య పరికరాల వరకే పరిమితం కాదు. వర్క్‌షాప్‌లు, పాఠశాలల భాగస్వామ్యాలు, గ్రామీణ అవుట్‌రీచ్ కార్యక్రమాల ద్వారా సంగీత సమాజాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ భాగస్వామ్యం ప్రతి ఆశావహ కళాకారునికి సంగీతాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే మా దృక్పథాన్ని బలపరుస్తుంది."ఎ.ఆర్. రెహ్మాన్ మాట్లాడుతూ:"యమహా ఎప్పుడూ ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచింది. సంగీతంలో ఉన్నత ప్రమాణాలను కలిగి ఉన్న బ్రాండ్‌తో అనుబంధం కలిగినందుకు నాకు గర్వంగా ఉంది. వారి 'మేడ్ ఇన్ ఇండియా' దృష్టికోణం నాణ్యమైన వాద్య పరికరాలను మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ కార్యక్రమం నా ఖవీ మ్యూజిక్ కన్జర్వేటరీ మరియు ది సన్‌షైన్ ఆర్కెస్ట్రాలో శిక్షణ పొందుతున్న యువ ప్రతిభలకు ఇప్పటికే ప్రయోజనం కలిగిస్తోంది. మనం యువ కళాకారులను మార్గదర్శనం చేస్తూ, సంగీత విద్యను బలోపేతం చేస్తే, భారతీయ సంగీతకారులు ప్రపంచ వేదికపై ముందంజలో నిలుస్తారు."యమహా మ్యూజిక్ ఇండియా గురించి:2008 మార్చిలో స్థాపించబడిన యమహా మ్యూజిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యమహా కార్పొరేషన్ గ్లోబల్ గ్రూప్‌లో భాగంగా పనిచేస్తూ, భారత మార్కెట్‌కు యమహా సంగీత వాద్య పరికరాలు మరియు ఆడియో ఉత్పత్తుల పూర్తి శ్రేణిని అందిస్తోంది. సంస్థ ప్రధాన కార్యాలయం హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉంది. మా సంస్థ తత్వాలు వినియోగదారులపై కేంద్రీకృతమైన నిర్వహణలో ప్రతిఫలిస్తాయి. ఉత్పత్తులు మరియు సేవలలో ఉత్తమతను అందించడం, ప్రస్తుత మార్కెట్లను విస్తరించడం మరియు కొత్త మార్కెట్లను సృష్టించడం, పరిశోధన మరియు అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం, వినియోగదారులకు అమ్మకాల అనంతరం మెరుగైన సేవలు అందించడం, గ్లోబలైజేషన్‌ను ప్రోత్సహించడం మరియు విభిన్నీకరణ ద్వారా అభివృద్ధి సాధించడం మా ముఖ్య లక్ష్యాలు. భారతదేశంలో దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, యమహా మ్యూజిక్ ఇండియా "మేడ్ ఇన్ ఇండియా" ఉత్పత్తులను బలోపేతం చేస్తూ, ముఖ్యంగా ఆడియో మరియు సంగీత వాద్య పరికరాల విభాగాల్లో అభివృద్ధి చెందుతోంది. 2019 నుండి చెన్నైలో తయారీ యూనిట్‌ను స్థాపించడం ద్వారా సంస్థ దేశీయ తయారీ సామర్థ్యాన్ని విస్తరించింది. ఖర్చు తగ్గింపు, సరఫరా చురుకుదనం, మార్కెట్‌కు వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచడంలో ఇది సహాయపడుతోంది. ఈ యూనిట్‌లో సంస్థ నిరంతరం కొత్త ఆవిష్కరణలు చేస్తూ అభివృద్ధి కొనసాగిస్తోంది. యమహా యొక్క తత్వం-శబ్దం మరియు సంగీతం ద్వారా జీవితాలను సమృద్ధిగా చేయడం-సృజనాత్మకతను ప్రోత్సహించే సంస్కృతిని పెంపొందిస్తుంది మరియు సంగీతాన్ని ప్రతి ఒక్కరికీ జీవితకాల ప్రయాణంగా మారుస్తుంది.

## వనస్థలిపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాక్స్ క్రికెట్ విజయవంతంగా ముగిసింది

- ముఖ్యఅతిథిగా: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి






**ఎల్బీనగర్, మార్చి 22 (నగర నిజం):** వనస్థలిపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే ఉద్దేశంతో నిర్వహించిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా కొనసాగింది. మార్చి 22, 2026న కమలానగర్‌లోని మార్వెల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 14 జట్లు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఈ టోర్నమెంట్‌ను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ వనస్థలిపురం అధ్యక్షుడు లయన్ ఎస్.జె.ఎస్. నంద కిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పీడీజీ మనోహర్ రెడ్డి, డిఎల్ రెడ్డి, సెక్రటరీ లయన్ పి. రవీందర్ రెడ్డి, జెడ్‌సీవీ దురయ్య, మల్లికార్జున తదితర ప్రముఖులు పాల్గొన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. స్థానికుల సహకారంతో ఈ క్రీడా వేడుక ఘన విజయాన్ని సాధించింది.

## బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చెయ్యి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్



**ఇబ్రహీంపట్నం, మార్చి 22 ( నగరనిజం ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2006- 2007 బడ్జెట్లో విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐ యాచారం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో నాణ్యమైన విద్య, అంతర్జాతీయ ప్రమాణాలు, డిజిటల్ అభివృద్ధి వంటి, మాటలు పదే పదే వినిపించి, క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి పరిష్కారం చూపలేదని మండిపడ్డారు. రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లల్లో విద్యారంగానికి కేటాయించిన వాటా 26,674 కోట్లు (8.22%) కేటాయించడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో మొదటి బడ్జెట్లో 15 శాతం కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా ఈ బడ్జెట్ లోను విస్మరించిందన్నారు. కనీసం 10 శాతం కూడా చేయలేకపోవడం ప్రభుత్వ మాటలకు చేతలకు మధ్య వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. బడ్జెట్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలపై ప్రభుత్వం రూ,4,343 కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు. గత బకాయిలు భారీ పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావనలేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాజీవ్ యాత్ ఆధ్వర్యంలో తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా చలివేంద్రం ప్రారంభం



**చౌటుప్పల్ మార్చి 22 (నగర నిజం) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి రామచంద్రం జ్ఞాపకార్థంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ను చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు తాటి రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారి జ్ఞాపకార్థంగా సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం ప్రతీ సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రమును ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీరుస్తున్నందుకు వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, పాక చిరంజీవి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చెరుకు లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోశిక రవి, గుర్రం వెంకటేశం, గోశిక ప్రభాకర్, బొబ్బిళ్ళ రాజేందర్, రఫీ, బొంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లగూడ వద్ద తిరుమల చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన బండి గోపాల్ యాదవ్





- కస్టమర్ల నమ్మకానికి మరో పేరు తిరుమల చికెన్ సెంటర్ అంటున్న శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్
- కేజీ చికెన్ కు 2 గుడ్లు ఫ్రీ అంటున్న షాపు యజమాని అమరేందర్

**రాజేంద్రనగర్, మార్చి 22 (నగరనిజం ప్రతినిధి):** కస్టమర్ల నమ్మకానికి మరో పేరు తిరుమల చికెన్ సెంటర్ అని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ప్రశంసించారు. ప్రజల నమ్మకాన్ని మమ్ము చేయకుండా కస్టమర్లకు నాణ్యమైన చికెన్ అందించాలని ఆయన చికెన్ షాప్ నిర్వాహకులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని రాళ్లగూడ - సిద్దుల గుట్ట రోడ్డు అమరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తిరుమల ఫ్రెష్ న్యూ చికెన్ సెంటర్ ను ఆదివారం నాడు శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్.... శంషాబాద్ వద్ద రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటయ్యాక ఇక్కడ జనాభా సంఖ్య రెట్టింపు అయిందని చెప్పారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల్లో నాన్ వెజ్ షాపులు అధికమయ్యాయని అభిప్రాయపడ్డారు. అయితే కస్టమర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి నాణ్యమైన చికెన్ అందించాలని తిరుమల ఫ్రెష్ న్యూ చికెన్ సెంటర్ యజమాని అమరేందర్ కు బండి గోపాల్ యాదవ్ సూచించారు. అదేవిధంగా షాపు నిర్వాహకులు ఖచ్చితంగా పరిశుభ్రతను పాటించి తీరాలని సూచించారు.

### కేజీ చికెన్ కొంటె 2 గుడ్లు ఫ్రీ - అమరేందర్

కస్టమర్లను ఆకర్షించడానికి తిరుమల ఫ్రెష్ న్యూ చికెన్ సెంటర్ యజమాని సరికొత్త ఆఫర్ ను ప్రకటించారు. కేజీ చికెన్ కొంటే 2 గుడ్లు ఫ్రీగా ఇస్తామని ప్రకటించారు. కస్టమర్ల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన చికెన్ అందిస్తామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా మార్కెట్ ధర కంటే కూడా తక్కువ ధరకు చికెన్ అందిస్తామని తెలిపిన అమరేందర్... పెళ్లిళ్లు,శుభకార్యాలకు ఆర్డర్లపై కూడా చికెన్ అందిస్తామని ఆయన వెల్లడించారు. పెళ్లిళ్లు, శుభకార్యాలకు ఆర్డర్లు ఇవ్వాలి అనుకున్న వాళ్ళు 834150226 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తమ ఆర్డర్లు ఇవ్వాలని అమరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ తో పాటు శంషాబాద్ రాల్లగూడ యాదవ్ కాలనీ అధ్యక్షుడు బండి వెంకటేష్ యాదవ్, కాలనీ ఉపాధ్యక్షుడు కే కృష్ణ యాదవ్, కవ్వగూడ రత్నం తదితరులను షాపు యజమాని అమరేందర్ శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కుమ్మరి రాజు అలియాస్ డాడీ, వరదారెడ్డి, రమేష్, నాగేష్, గణేష్, మల్లేష్, ప్రభాకర్, అర్జున్ యాదవ్, శ్యాంసుందర్, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీలు విద్య , వైద్య ఉపాధితో పాటు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి




- తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి



**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) మార్చి 22:** పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు శ్రీ దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు . ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది . నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను , యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం , మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి , కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ , నాగేశ్వరరావు , అప్పారావు , పారుపల్లి సత్యనారాయణ , దేవరశెట్టి సత్యనారాయణ , ముసునూరు రామారావు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , రమేష్ బాబు పాల్గొన్నారు

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి
- డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
- మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం : (నగర నిజం)మార్చి -22:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్. ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, ఉన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE